హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే – ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.
* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం**:

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు**:

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము**:

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం . . . . . . . . . . . . . . . . . . . . . . . 1
2. మానవుని పతనము - పర్యవసానములు (ఫలితము) . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం

ఈ పాఠ్య భాగములు అత్యంత ప్రధానమైనవి. ఎందుకంటే సృష్టికి సంబంధించిన సత్యాలు వీటిలో వివరించబడ్డాయి. పరిణామ సిద్ధాంతం గురించి ఎంతో స్వేచ్ఛగా స్కూల్ లో విద్యార్థులకు బోధిస్తున్న ఈ దినాలలో సత్యాన్ని వారికి సరిగా వివరించుటకు ఇది చక్కని అవకాశం. దేవుని సత్యాలు వారి హృదయాలలో నాటబడునట్లు ప్రార్థించవలసిన అవసరత ఎంతో ఉంది. ఆదికాండములో మొదటి 11 అధ్యాయముల నుండి ప్రస్తుత పాఠ్య భాగములు తీసుకొనబడినవి. మీకు చక్కగా అర్థం కావడానికి ముందుగా ఈ అధ్యాయాలు చదువుకుంటే మంచిది.

* దేవుడు ఎవరు? – ఆయన గొప్ప సృష్టికర్త. ఆయన శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, ప్రేమామయుడు, దయ కలిగిన వాడు, సృష్టికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చే వాడు (1–4 పాఠాలు).

* మానవుడు ఎలాంటివాడు? – మానవుడు అవిధేయత,చెడుతనము, అపనమ్మకముతో నిండి తనకు ఇష్టమైన త్రోవలో నడిచేవాడు, పరిశుద్ధుడైన దేవుని న్యాయవిధులు కంటె, సాతాను యొక్క చెడు ఆలోచనలు అనుసరించేవాడు (5–7,9–10 పాఠాలు).

* పాపక్షమాపణకై దేవుని మార్గము – ఆదాము హవ్వల ద్వారా లోకములో పాపము ప్రవేశించింది, కాని దేవుడు తన కృపను బట్టి రక్తము ద్వారా పాపుల రక్షణకై మార్గాన్ని ఏర్పరిచాడు. యుక్త కాలమున దేవుని గొర్రెపిల్లగా లోకరక్షకుని గా ప్రభువైన యేసు ఈ భూమి మీదకు వచ్చి సాతాను అధికారాన్ని నాశనం చేశాడు. (6–7 పాఠాలు).

* దేవుని మార్గమును తృణీకరిస్తున్న మానవుడు – దేవుని హెచ్చరికలను దయను, సహనాన్ని మానవులు తిరస్కరిస్తూనే ఉన్నారు. జలప్రళయము తరువాత కూడా కయీను, నోవహు దినములలో వలె వారికి ఇష్టమైన చెడు త్రోవలో మానవులు నడుచుట 12వ అధ్యాయములో స్పష్టంగా చూడవచ్చు. అందువలన వారికి శిక్ష తప్పలేదు.

బైబిల్ మొత్తం అర్థం చేసుకోవడానికి ఈ అధ్యాయాలు పునాది వంటివి. ఆదికాండమును కొన్నిసార్లు “ఆదికాండము సువార్త” అని అంటారు. మానవ పతనము తరువాత దేవుడు ఏర్పరచిన రక్షణ మార్గమును మనము ఈ అధ్యాయాలలో స్పష్టంగా చూడగలము (హెబ్రీ 9:22).

# అధ్యాయము 2: మానవుని పతనము - పర్యవసానములు (ఫలితము)

**ఆదికాండము 3:9-24**

**ఉద్దేశము/లక్ష్యము**: ఆదాము హవ్వలు చేసిన పాపన్నిబట్టి ప్రపంచము ఎదుర్కొంటున్న బాధలు, కష్టాలు గురించి బోధించుట.

**ముఖ్యాంశము**: మీరు ఒక అందమైన చిత్రాన్ని గీసారు అనుకుందాము. మీతో ఎప్పుడూ సరిగా మాట్లాడని ఒక అబ్బాయి వచ్చి ఆ బొమ్మ మీద కాఫీ పోశాడు, అప్పుడు అది పూర్తిగా పాడైపోతుంది కదా! మీకు ఎలా అనిపిస్తుంది? దేవుని అందమైన సృష్టికి కూడా అదే జరిగింది. సాతానుకు దేవునిపై ద్వేషం. దేవుడు ఎంతో అందంగా చేసిన సృష్టిని పాడుచేసి, ఆదాముకు దేవునికి మధ్య ఉన్న సహవాసాన్ని నాశనం చేయాలనుకున్నాడు. సాతాను ఎలా కుయుక్తిగా తన పనిని జరిగించాడో గతవారం చూశాము. సాతాను చెడుతనము హవ్వను శోధించినట్లు మనము చూశాము. ఆదాము కూడా శోధనలో పడి దేవుని ఆజ్ఞను ప్రక్కన పెట్టి హవ్వ మాటలు విన్నాడు.

దేవుడు సమస్తమును ఎరిగినవాడు. ఆదాము హవ్వలు పాపము చేశారు అని దేవునికి తెలుసు. ఆయన సాయంకాలము తోటలోనికివచ్చి వారిని పిలువగా వారు చెట్ల చాటున దాగుకొని రాలేదు. ఆదాము తాను తప్పు చేశాను అని గ్రహించి భయపడ్డాడు. దేవుడు నేను తినవద్దు అని ఆజ్ఞాపించిన వృక్షఫలములు తిన్నావా అని ఆదామును అడుగగా ఆదాము హవ్వపై నేరము చెప్పసాగాడు. దేవుడు హవ్వను అడిగినప్పుడు, హవ్వ సాతానుపై నెపములు చెప్పసాగింది (ఆదికాండము 3:8-13). తాము చేసిన తప్పులను ఇతరులపై నెట్టడానికి వారిద్దరూ ప్రయత్నించారు, కాని దేవుడు పరిపూర్ణుడు,పరిశుద్ధుడు,న్యాయవంతుడు మరియు నీతిపరుడు. తాను సృష్టించిన ప్రపంచమును పాడుచేసిన వారిని తప్పక శిక్షించాలి అని నిశ్చయించుకున్నాడు.

**సాతానుకు దేవుడు విధించిన శిక్ష**: సాతాను పామువలె మారు రూపముతో మోసపుచ్చాడు గనుక దేవుడు సర్పమును శపించాడు. ఇకనుండి సర్పము తన కడుపుతో ప్రాకుచు, బ్రతుకు దినములన్నియు మట్టి తింటుంది అని చెప్పాడు. చాలామందికి పాములు అంటే ఇష్టం ఉండదు. అవి భయంకరంగా జారిపోతూ ఎంతో ప్రమాదకరంగా ఉంటాయి.

కాని సాతాను దేవునితో పోరాటం చేస్తూనే ఉన్నాడు. దేవుని ద్వేషిస్తూ ఇతరులు కూడా ద్వేషించు నట్లు వారి మనస్సులను పాడు చేస్తుంటాడు. ఇది చాలా ప్రమాదకరమైన విషయం. కాని తాను చేసిన మనుష్యులను సాతాను నుండి తప్పించుటకు దేవుడు ఒక మార్గాన్ని సిద్ధ పరచాలని ఇష్టపడ్డాడు. సాతానుపై పోరాడి, సాతాను శక్తిని తీసివేయుటకు, సాతాను తలను చితక గొట్టుటకు ఒకరు జన్మించ బోతున్నారు అని దేవుడు సాతానును హెచ్చరించాడు. ఒక దినాన ప్రభువైన యేసు ఈ లోకములోనికి వచ్చి సిలువపై ప్రాణం పెడతాడు అని దేవుడు చెప్తున్నాడు. ఈ కార్యము ద్వారా అందరికి పాపక్షమాపణ దొరుకునట్లు దేవుడు తన ప్రణాళికను సిద్ధం చేస్తున్నాడు. ప్రభువైన యేసు సాతానుపై గొప్ప విజయం పొందుతాడు (ఆదికాండము 3:14-15).

**హవ్వకు దేవుడు విధించిన శిక్ష**: నీ ప్రసవవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను అని దేవుడు హవ్వకు చెప్పాడు. ఎంతో వేదనతో పిల్లలను కంటావు, ఆదాము నీపై అధికారాము కలిగి ఉంటాడు అని దేవుడు హవ్వను శపించాడు. ఆదాముకు లోబడి ఉండాలి అని కూడా చెప్పాడు(3:16). మొదట హవ్వ పాపము చేసింది గనుక ఆమె సరియైన నిర్ణయాలు తీసుకోలేదు అని దేవుడు తలంచాడు (1తిమోతి 2:14).

**ఆదాముకు దేవుడు విధించిన శిక్ష**: ఆదాము చూపిన అవిధేయతను బట్టి దేవునికి సాతానుతో పాటు ఆదాముపై కూడా కోపం వచ్చింది. ఏదెను తోటను కాపాడే పని ఆదాముకు ఇవ్వబడింది, కాని ఇప్పుడు వారిద్దరూ తోటనుండి బయటకు వెళ్లగొట్టబడ్డారు(3:23). వారి అందమైన నివాసాన్ని వదిలి వెళ్లటం వారిని ఎంతగానో బాధించి ఉండవచ్చు. ఇకనుండి నేలపై ముండ్లతుప్పలు, గచ్చపొదలు పెరుగుతాయి అని దేవుడు ఆదామును హెచ్చరించాడు. దేవుని అద్భుతమైన అందమైన సృష్టి ఈ విధముగా చెడిపోవడం ఆదాము, హవ్వలకు ఎంతో దుఃఖాన్ని కలిగించి ఉంటుంది. వారు ఇప్పుడు కష్టపడి పంటలు పండించి ఆహారము సంపాదించుకోవాలి, ఇకనుండి ఆదాము ఎంతో ప్రయాసముతో

కష్టముతో పని చేయాలి, ప్రతిదినము ఎండలో పనిచేసి అలసిపోయే పరిస్థితులు ఆదాముకు కలిగాయి.

ఆదాము, హవ్వలు ఒక దినము శారీరకంగా కూడా చనిపోతారు అని దేవుడు సెలవిచ్చాడు. వారు చనిపోయిన తరువాత వారి శరీరాలు తిరిగి మట్టిలో కలిసిపోతాయి అని చెప్పాడు. ఎంత దుఃఖకరం! ఆదాము హవ్వలు పాపం చేయకుండా ఉంటే ఇవన్నీ వారికి సంభవించి ఉండేవి కాదు. వారు నిత్యము సంతోషంగా జీవించు ఉండేవారు. దేవుని మాటలను లక్ష్యపెట్టక, దుష్టుడైన సాతాను మాటలు వారు విన్నారు.

**దేవుని దయాళుత్వము**: దేవుడు వారిని శిక్షించినప్పటికి, ఇంకా ప్రేమిస్తూనే ఉన్నాడు. ఆదాము, హవ్వలు అంజూరపు ఆకులతో వస్త్రములు చేసికొని వేసుకున్నారు అని చూశాము కదా! కానీ ఆకులతో వారు తయారు చేసుకున్న బట్టలు ఎక్కువ రోజులు ఉండవు అని దేవునికి తెలుసు కనుక జంతువుల చర్మముతో బట్టలు చేయించి వారికి ఇచ్చాడు. ఒకవేళ గొర్రె చర్మముతో ఆ బట్టలు తయారుచేయబడి ఉండవచ్చు.

దేవుడు ఎంతో కనికరము తో వారిని ఏదెను తోట నుండి బయటకు పంపివేశాడు. దేవుడు ఒక గొప్ప ఉద్దేశముతో అలా చేశాడు. ఆ తోట మధ్యను జీవవృక్షము కూడా ఉంది. ఆదాము హవ్వలు ఆ వృక్ష ఫలములు తింటే వారు నిత్యము పాపపు శరీరాలతో జీవించవలసి వస్తుంది. అది ఎంత భయంకరం. పాపపు హృదయాలతో భూమిపై మరణించకుండా జీవించడం ఎంత దుర్భరం! వారు తిరిగి ఏదెను తోట లోనికి ప్రవేశించకుండా తూర్పు దిక్కున కెరూబులను, జీవవృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను దేవుడు నిలువబెట్టాడు. దేవుడు సాతానును ఓడించుటకు దయతో ప్రభువైన యేసును పంపుతాను అని వాగ్దానం చేశాడు.

**సందేశము**: ఆదాము హవ్వలు చేసిన ఒకే ఒక పాపమువలన ప్రపంచములోని సమస్తము పాడైపోయింది. ఎక్కడ చూచినా బాధ, దుఃఖము, కష్టాలు, మరణం, మనుష్యులు ఒకరినొకరు ద్వేషించుకొనడం, జంతువులు ఒకదానినొకటి చంపుకొని తినడం, పురుగులు, పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలు పంటలను పాడు చేయడం, ఆహారం కోసం కష్టపడడం ఇలా ఎన్నో సంభవించాయి. పాపము వలన ప్రపంచములోని సమస్తము పాడు చేయబడింది.

**అన్వయింపు**: విచారకరమైన విషయం ఏమిటంటే మనము అందరమూ పాపులమే. కేవలం ఆదాము హవ్వలు మాత్రమే పాపులు కాదు గాని ప్రపంచములోని ప్రతి ఒక్కరూ పాపాలు చేసినవారే. మనుష్యులు అబద్ధాలు చెప్తారు, దొంగిలిస్తారు,హత్యలు చేస్తారు ఇంకా ఎన్నో చెడు పనులు చేస్తుంటారు. చిన్నపిల్లలు కూడా అసూయ, స్వార్ధం, అల్లరి,ఈర్ష్య కలిగి ఉంటారు. దేవుడు మనలను పాపము చేయమని చెప్పాడా? లేదు కదా! దేవుడు తప్పు అని చెప్పినా అదే పనులు చేయడానికి మనమందరము ఇష్టపడతాము. ఎప్పుడూ పాపము చేయకూడదు అని ఎంతో గట్టిగా నిర్ణయించుకున్నా, అలా ఉండలేము(యోహాను 3:19). మనకు ఇష్టమైన పనులు చేస్తే సంతోషంగా ఉంటాము అనుకుంటాము, కాని అది నిజంకాదు. పాపము చేసిన తరువాత ఆదాము హవ్వలు సంతోషంగా ఉండలేకపోయారు. సాతాను మాట వినకుండా దేవునికి విధేయత చూపి ఉంటే బాగుండేది కదా అని ఎన్నోసార్లు అనుకొని ఉండవచ్చు. పాపక్షమాపణ కొరకు మనము యేసు దగ్గరకు వెళ్లాలి. ప్రభువైన యేసు మన హృదయాలు మార్చగలడు గనుక మనము పాపమును ద్వేషించి దేవుని ప్రేమించగలము. అప్పుడే మనము నిజంగా సంతోషంగా ఉండగలము.


సృష్టి ఎదుర్కొంటున్న పరిస్థితులను చూసినప్పుడు ఎంతో దుఃఖం కలుగుతుంది (రోమా 8:22). పిల్లి చిన్న పక్షులను చంపి తినడం, జంతువులు ఒకదానినొకటి చంపుకొనడం టి.వి. ప్రోగ్రాంలో చూచినప్పుడు బాధగా ఉంటుంది కదూ! దేవుడు ప్రపంచమును సృష్టించినప్పుడు ఆ విధంగా లేదు అని మనము గుర్తించాలి. ఇవన్నీ ఆదాము హవ్వల పాపము వలన సంభవించాయి. ప్రభువైన యేసు భూమి మీదకు రెండవ రాకడలో వచ్చినప్పుడు తిరిగి అన్ని విషయాలు చక్కగా చేయబడతాయి. పాపము చెడుతనము శాశ్వతంగా నాశనమవుతాయి. ప్రభువైన యేసును విశ్వసించినవారు పరిపూర్ణులుగా చేయబడతారు (రోమా 8:19-23).

**కంఠతవాక్యము**: పాపమువలన వచ్చుజీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము (రోమా 6:23).

# మానవుని పతనము - పర్యవసానములు (ఫలితము)




పైన చూపించిన విధంగా ముక్కల గీత మీదుగా మడత పెట్టండి.




# మానవుని పతనము - పర్యవసానములు (ఫలితము)



పైన చూపించిన విధంగా చుక్కల గీత మీదగా మడత పెట్టండి.



# మానవుని పతనము - పర్యవసానములు (ఫలితము)



# పదాలను వెతకండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| సం | తో | షం | త | ఆ | ప | ఛ | భ | ఆ | భ |
| ఢ | శ | య | భ | జ్ఞ | భ | పా | ప | ము | ఢ |
| య | ర | శ | ఘ | ఘ | ర | య | భ | భి | శ |
| భ | వి | ధే | య | త | య | య | ప | ఛ | ఘ |
| ఘ | దే | వ | దూ | త | శి | శ | ఆ | ప | ఋ |
| భ | భి | భ | ఛ | పం | క్ష | ప | ఢ | ప | ఏ |
| ఆ | సా | తా | ను | డ్లు | ఘ | భ | ప | ఢ | శ |
| త | య | శ | య | ఆ | య | ఘ | ర | భి | ఛ |
| ఛ | ఘ | ర | ఛ | ఢ | త | ప | ఋ | ఢ | ప |
| భ | ఆ | ప | త | ర | త | ఛ | ఋ | ర | ప |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. పాపము
2. సాతాను
3. ఆజ్ఞ
4. పండ్లు
5. విధేయత
6. సంతోషం
7. శిక్ష
8. దేవదూత